RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 246 పేజీలు - 08 మంగళవారం 29 జులై 2025

## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

**- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు- చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ఎలాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

**కార్యకర్తలతో కలసి సమావేశాలు**

**జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:**తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ మిగతాది 2లో...

## విలువల రాజకీయాలకు ఆద్యుడు
# జైపాల్ రెడ్డి

**తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం**

**వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి**

**నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు**






**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని మిగతాది 2లో...




## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

**- అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి**

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు




## గద్వాల పత్తి రైతులకు
# 700 కోట్ల బకాయిలు

**వెంటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం**

**నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం**

**మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి మిగతాది 2లో...

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు
# నిదర్శనం

**మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది**

**ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి**

**పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం**

**మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం**

**లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 28:** ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా మిగతాది 2లో...

## సిగాచీ మృతుల కుటుంబాలకు
# అందని సాయం

**కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు**

**కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన**



**తొలి అక్షరం/సంగారెడ్డి,జూలై28:** సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం మిగతాది 2లో...

## మోడీ కాదు...
# రాహుల్ కన్వర్టెడ్


**కులగణన అంతా తప్పుల తడక**

**రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం**

**మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:**మోడీని న్వర్టెడ్ బీసీ అని సిఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట మిగతాది 2లో...



## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

**గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం**

**సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ మిగతాది 2లో...

## ఆత్మహత్యకు పాల్పడబోయిన
# యువకుడు

**మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది**

**అభినందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గం చెరువు తీగల వంతెన మిగతాది 2లో...

# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగిలో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.


# ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

- అభినందించిన సిఎం రేంవత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక -టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ-ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడించి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు. మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ -టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.

# తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై28:** తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

# గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్ఎ కృష్ణామోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి స్థంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

(మొదటి పేజీ తరువాయి)



వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు.బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శించారు.స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకో కూడదు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది.మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించ లేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజు లైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించు కుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు డా. నర్సింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

(మొదటి పేజీ తరువాయి)

అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# జూరాల 12 గేట్లు ఎత్తివేత

**తొలి అక్షరం/గద్వాల,జులై28:** జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలాశయానికి ఇన్ ఎలో 1,00,257 వేల క్యూసెక్కులుండగా ఔట్ ఎలో 92,556 క్యూసెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 12 గేట్లు- ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.816 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ 317.170 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 7.795 టిఎంసిలుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 9.657 టిఎంసిలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి ఐదు కేంద్రాలలో కొనసాగుతోంది.

# స్థానికంగా డాక్టర్స్ 24 గం.లు అందుబాటులో ఉండాలి

- అన్ని రకాల రక్త పరీక్షలు పిహెచ్‌సిలో నిర్వహించాలి
- పాము, తెలు విష సర్పలా విరుగుడు వాక్సిన్‌లు అందుబాటులో ఉండాలి
- నెల్లికుదురు పిహెచ్‌సి ముందు ప్రగతిశీల యువజన సంఘ పివైఎల్ ఆధ్వర్యంలో ఆందోళన
- జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య




**తొలి అక్షరం/నెల్లికుదురు జూలై 27:** వర్ష కాలం సీజన్ ప్రారంభం అయిందున నెల్లికుదురు మండల వ్యాప్తంగా సీజనల్ వ్యాధులను అరికట్టాలని అదేవిధంగా స్థానికంగా డాక్టర్లు 24 గం అందుబాటులో ఉండాలని నెల్లికుదురు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి.హెచ్.సి ముందు ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ వైద్య అధికారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూపి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కా!ఇరుగు అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళన కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు భాగంగా నేడు నెల్లికుదురు పి హెచ్ సి.ముందు ఆందోళన నిర్వహించినట్లు వారు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగ సమస్యలు పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలంఅయింది అని, వర్షాకాలం సీజన్లో టైపాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విషజ్వరాలు వస్తున్నాయి అని, వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయి అని పాములు, తెలు వీస సర్పాల తో ప్రమాదం పొంచి ఉన్నది అని,వాక్సిన్ అందుబాటులో ఉంచాలని దోమతేరలు పంపిణి చేయాలనీ, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలని లేని యడల జిల్లా వైద్య కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని, వారు అన్నారు.ఈ కార్యక్రమం లో పి వై ఎల్ నాయకులు సయ్యద్ పాషా, రాజేష్, స్టాలిన్, విజయ్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు విప్లవాభినందనలతో ఇరుగు అనిల్ జిల్లా సహాయ కార్యదర్శి పి వై ఎల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్లను బాగు చేయండి

- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వీరు నాయక్ ఆధ్వర్యంలో ధర్నా...



**తొలి అక్షరం/కేసముద్రం జూలై 28:** అభివృద్ధి పేరిట కొత్త రోడ్లు వేస్తున్నారు సరే కనీసం ఉన్న రోడ్డు ను కూడా మరమ్మత్తు చేయలేక పోతున్నారని బి ఆర్ ఎస్ నాయకులు సోమవారం మహబూబాద్ జిల్లా కేసముద్రం పట్టణం లో ధర్నా చేపట్టారు. ఇటీవలే మున్సిపాలిటీ గా మారిన కేసముద్రం కు రోడ్డు వెడల్పు లో భాగంగా కోట్ల రూపాయలు తెచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు ప్రస్తుత పట్టణ రోడ్ల దుస్థితి కనబడటం లేదా అని పట్టణ అధ్యక్షులు వీరు నాయక్ ప్రశ్నించారు. పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో , రోడ్ల దుస్థితి పై వీరు నాయక్, కాంగ్రెస్ నాయకుల అబద్ధపు మాటల పై అగ్రహం వెలుబుచ్చారు . కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లోని ఉప్పరపల్లి రోడ్, అంబేత్కర్ సెంటర్, గాంధీ సెంటర్, మార్కెట్ బజార్, పూలే సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, కేసముద్రం విలేజ్ మైన్ రోడ్, తో సహా మొత్తం పట్టణపు రోడ్లన్నీ గుంతలు పడి, నీరు నిలిచి, వాహన చోదకులకు ఎంతో కష్టం నష్టం అవుతున్నదని, పలు ప్రమాదాలకు దారి తీస్తున్నట్లు వీరు నాయక్ ఆవేదన వ్యక్తంచేస్తు ఇప్పటికైనా గుంతల రోడ్లను మరమతులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ... మోసపు మాటలతో గద్దె ఎక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిపై, ప్రజల ఇబ్బందులపై కొద్దిగానైనా దృష్టి సారించాలి అని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం లోలిమాజీ మార్కెట్ ఛైర్మెన్ నీలం సుహాసిని దుర్గేశ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు కొంగ్రేడ్డి రవీందర్ రెడ్డి, సట్ల వెంకన్న, ముత్యాల శివకుమార్, ఇంటికన్నె మాజీ సర్పంచ్ రమేష్ నల్లా కిరణ్, బాణోత్ వెంకన్న నాయక్ తొనుపునూరి సాయి, మోడం రవీందర్ గౌడ్, రడం శీను, ధరావత్ బీమా, కుమారస్వామి, కమటం స్వామి, బానోత్ శీను బాదావత్ గణేష్ నాయక్, కాసు సాయి, మేకల సురేష్ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బోల్లంపల్లి సారయ్య మృతి బీఎస్పీ పార్టీకి తీరని లోటు

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్



**తొలి అక్షరం,ములుగు జూలై 28 :** బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,2018 వరంగల్ బీఎస్పీ అభ్యర్థి మాజీ BAMCEF నాయకులు, బీఎస్పీ నాయకులు, Rtd పోస్ట్ మాస్టర్ గా బోల్లంపల్లి సారయ్య అకాల మృతికి చింతిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు గా ప్రభాకర్ మంద గారి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన బీఎస్పీ నాయకులం నేడు స్వగ్రామం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో స్వగృహం లో భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి బీఎస్పీ జెండాను వారి మృతదేహంపై కప్పి ఘన నివాళులు అర్పించి , పాడే మోసి అంత్య క్రియలు పూర్తి చేసి వారి సతీమణికి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి ఓదార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజురాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ హన్మకొండ జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబెడ్కర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజుములుగు జిల్లా నాయకులు మైస సతీష్, ముఖేష్, శ్రీధర్,వేణు ఉమ్మడి జిల్లా బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసంలో శివాలయంలో ఘనంగా అభిషేకాలు

- సోమవారం.. శివయ్యను ఇలా ఈజీగా ప్రసన్నం చేసుకొవచ్చు..
- ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ





**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 27:** సోమవారం శ్రావణమాసం సందర్భంగా మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి శివాలయములో సోమవారం ఘనంగా అభిషేకాలు కుంకుమ అర్చనలు నూతన వాహనాలు తో పాటు తదితరపూజలు నిర్వహించినట్లు శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ సోమవారం తెలిపారు అనంతరం తొలి అక్షరం తో దేవేందర్ శర్మ మాట్లాడుతూ మాసంలో చాలా మంది శివ, కేశవుల్ని ఎక్కువగా పూజించుకుంటారు . శ్రావణ మాసంలో శివుడి గురించి అభిషేకాలు చేస్తారు. ఈ మాసంలో మనం చేసే పూజలు,వ్రతాలు, హోమాలు ఇతర మాసాల్లో కూడా వెయ్యిరెట్లు శుభయోగాలను ఇస్తాయి.ఈ క్రమంలో మనంతొలి శ్రావణ మాసం రోజున పాటించాల్సిన నియమాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.శ్రావణ మాసంతొలి సోమవారం రోజున ఉదయం బ్రహ్మముహూర్తంలో నిద్రలేవాలి. శుభ్రంగా స్నానంచేసి శుచీగా ఉన్న దుస్తుల్ని ధరించాలి. ఈ నేపథ్యంలో ముఖ్యంగా దేవుడి దగ్గర దీపారాధనచేయాలి. శివుడ్ని అభిషేక ప్రియుడుఅని చెబుతుంటారు. ఆయనకు ఒక చెంబు నిండా నీళ్లు, పత్రి ఆకులు ఆయనకు అర్పిస్తే తెగ సంబర పడిపోతాడు. అందుకే సోమవారం తప్పకుండా శివుడికి అభిసేకం చేయాలి.పాలు, పెరుగు, తేనె, నెయ్యి,చక్కెర, ఫలాలు, అన్నం మొదలైన వాటితో అభిషేకం చేస్తే జీవితంలో అనుకొని విధంగా శుభయోగం కల్గుతుందని పండితులు చెబుతున్నారు. అంతేకాకుండా.. శ్రావణంలో.. సోమవారం రోజున శివుడికి బిల్వపత్రిని ఎవరైతే అర్పిస్తారో.. వారి పాపాలు అన్ని పటా పంచలైపోతాయి. శివుడికి బెల్లంను నైవేద్యంగా చూపించాలి. అంతేకాకుండా.. ఆరోజున శివుడి కోసం ప్రత్యేకంగా ఇష్టమై తెల్లని పూలతో అభిషేకం చేయాలి. భస్మం కూడా అర్పించాలి. అంతే కాకుండా.. శివుడి కోసం ఉపవాసం చేసినవారికి జీవితంలో ఉన్న కష్టాలు అన్ని దూరమౌతాయి. శివయ్యను భోళా శంకరుడు అంటారు. అందుకే పూర్వం అసురులు ఎక్కువగా శివుడ్ని గురించి తపస్సు చేసి ప్రసన్నంచేసుకున వరాల్ని పొందేవారు. ఇతర దేవుళ్ల కన్నా... శివుడు తొందరగా ప్రసన్నడవుతాడు. అందుకే శివయ్యను భోళా శంకరుడు అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా ఈ శ్రావణ మాసం తొలిసోమవారం శివుడికి అభిషేకాలు.. ఆయన వాహనమైన నందీకి కూడా ప్రత్యేకంగా పూజలు చేస్తేగొప్ప యోగం సిద్దిస్తుందని చెబుతుంటారు. గోవులకు ఏదైన గ్రాసం పెట్టాలి. జీవితంలో ఏర్పడిన కష్టాలు దూరమౌతాయి.శివాలయంలో నెయ్యితో బిల్వపత్రం చెట్టు కింద దీపాల్నివెలిగించాలి. అంతేకాకుండా.. శివుడి ప్రీతికోరకు రాత్రిపూట జాగరం కూడా చేయాలి. ఇలా ఒక ఐదు సోమవారాలు చేస్తే వారి ఇంట్లో ధనంకు ఎప్పటికి లోటుండదని చెబుతారు. జీవితంలో క్రమ క్రమంగా డెవలప్ మెంట్ ఉంటుందని పండితులు చెబుతుంటారు.

# కేశంపేటలో రూ.25లక్షల వ్యయంతో విద్యుత్ సంబంధించిన మరమ్మతులు ప్రారంభం

- నిధులు మంజూరు చేయించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** రంగారెడ్డి జిల్లా కేశంపేట గ్రామంలో గత 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లతో తరచూ అంతరాయం ఏర్పడుతోందని కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో, వారు వెంటనే స్పందించి గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు పాడుబడిన విద్యుత్ వైర్లను మార్చేందుకు, అదేవిధంగా గ్రామం విస్తరించడంతో అక్కడి వరకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయించారు. ఎన్నో ఏళ్ల సమస్యను తీర్చినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.విద్యుత్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు తునికి బిక్షపతి కుటుంబానికి 50కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందచేత

- అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తునికి బిక్షపతి నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య 50 కిలోల బియ్యం మరియు ఆర్థిక సాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, ఐదవ వార్డు అధ్యక్షులు గోర్ల నరేష్ నేత, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# బుడ్డి తండాలో వైద్య శిబిరం

- తండ వాసులకు ఉచిత మందులు పంపిణీ
- 56 మందికి వైద్యపరీక్షలు: ఎం.ఎల్.హెచ్.పి మమత




**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 27:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాల పెల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు సోమవారం ముంగిమడుగు ఉపకేంద్రము , బుడ్డితండాలో ఆరోగ్య వైద్య శిబిరము మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినదిఈ వైద్య శిబిరములోఎం.ఎల్.హెచ్.పి మమత. 56 మందికి బీపీ షుగర్ పరీక్షలు మరియు డెంగ్యూ , మలేరియా ఆర్ డి టి. పరీక్ష చేసి మందులు ఉచితంగా అందజేసినట్లు మమతతెలిపారు ఈ కార్యక్రమంలో ఆశాలు ముత్యం ఉమా తోపాటు తదితరులుపాల్గొనడం జరిగినది.

# కేసముద్రం పాస్టర్స్ లీడర్స్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై28:** కేసముద్రం మండలంలో కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం పరలోక ప్రార్థన సహవాస పాస్టర్స్,లీడర్స్ కమిటీని బిలీవర్స్ చర్చిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా జాన్ మహబూబ్, అధ్యక్షులుగా బనిశెట్టి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పుల్లెంల శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా డి.లాల్ సింగ్,సహాయ కార్యదర్శిగా వి.జోసెఫ్, కోశాధికారిగా టి.జాన్ వెస్లీ,సలహాదారులుగా ఈ. డేవిడ్ రాజ్,బి.విక్టర్ పాల్ఈ కమిటీ ప్రపంచ శాంతి, దేశ, రాష్ట్రాల అధికారులు, ప్రజల క్షేమం కోసం ప్రార్థనలు చేయడమే కాకుండా, నిరుపేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్య, వైద్యం, వస్త్రదానాలు, రక్తదాన శిబిరాలు వంటి సహాయక కార్యక్రమాలను చేపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# పత్తి, వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి వాహిని




**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 28:** దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల, గున్నేపల్లి రెవెన్యూ గ్రామ శివారులలో సోమవారం రోజు పత్తి, వరి పంటలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ,వరి నార్లు వేస్తున్న సమయంలో, నారు కట్టలు కట్టి,నారు వేసే ముందు నారు కొనలను సుమారు ఒక ఇంచు వరకు తుంచి వేయడం వలన ముగి పురుగు గుడ్ల దశ నాశనం అయ్యే అవకాశం ఉంటుందని సూచించారు.అలాగే, వరి నాటిన మూడు నుంచి ఐదు రోజుల్లోపు పెట్టిలక్లోర్ 50% EC 500 ml గడ్డి మందును వాడుకోవాలని సూచించారు.పత్తి పంటలో పెనుబంక, మసీపేను,ఇతర రసం పీల్చే పురుగుల నివారణకు అసెటామాప్రైడ్ 20% SP లేదా ఫిప్రోనిల్ 5% SC వాడుకోవాలని వారు సూచించారు.వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తకి అంజన్న పరామర్శ



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జులై 28:** ఇటీవల అనారోగ్యం చెందిన ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త పి. మల్లేష్ ని వారి స్వగృహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసికంగా ధైర్యంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకుంటూ వ్యాయామం చేయాలని సూచించారు. ఇలాంటి ఇబ్బంది ఉన్న తన సహకారం ఉంటుందని తెలియజేశారు.

## మల్లన్న పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి రవి ఇంట్లో మల్లన్న పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న బూడిద బిక్ష మయ్య గౌడ్ మరియు విమలక్క ,నర్సన్న, ఇమ్మాయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలోని బాలికలకు చట్టాలపై అవగాహన

**- పారా లీగల్ వాలంటీర్స్ కోక సబిత, కానుగంటి శ్రీశైలం, బత్తుల గణేష్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సోమవారం (తేదీ:-28-07-2025) నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో జూలై మాసం షెడ్యూల్లో భాగంగా పారా లీగల్ వాలంటీర్ కోక సబిత, కానుగంటి శ్రీశైలం, బత్తుల గణేష్ లు కలిసి సందర్శించి ఇంఛార్జి రమ్య అధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహనలో బాల కార్మికుల చట్టాలు, గృహ హింస నిరోధక చట్టం, బాల్య వివాహాలు, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

## ఈగల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థిల ప్రతిభ

**- సబ్-జూనియర్-జూనియర్ సీనియర్ ఖేలో ఇండియా సిటీ వుషు ఉమెన్స్ లీగ్ -2025**




**తొలి అక్షరం/కొత్తూరు, జులై 28:** జూలై 27న సంగారెడ్డిలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ లో కొత్తూరు గ్రామానికి చెందిన ఈగల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ హాజీ మాస్టర్ విద్యార్థిని నిధా రియాజ్ తాలూ సీ చెంక్వాన్ సబ్ జూనియర్ పోటీల్లో బ్రౌన్స్ మెడల్ కైవసం చేసుకున్నారు. షాన్ షు పోటీల్లో కే ప్రతిష్ట విద్యార్థి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఒమర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వేముల సతీష్,టోర్నమెంట్ ఆర్గనైజర్ పొచ్చయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ జావీద్ ఖాన్, ఈగల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ని కలిసిన తహసిల్దార్లు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 28:** నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ను సోమవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్లో జిల్లాలోని తహసిల్దార్లు అందరూ మర్యాద పూర్వక ంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: డా. వన్నాల వెంకటరమణ

**● మండల బిజెపి పార్టీ అధ్యక్షురాలు నాయిని అనూష- అశోక్**





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా,వాటికి సిద్ధంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పిలుపునిచ్చారు. నెక్కొండ మండలంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు నాయిని అనూష-అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల ఎన్నికల ప్రభారి కుడికాల శ్రీధర్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి మండల అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అద్భుతమైన పాలన, అమృత కాల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలు, అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వన్నాల వెంకటరమణ అన్నారు. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుడిలా పనిచేయాలని, నెక్కొండ మండలంలో ప్రతి బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, సుధానపు సారయ్య, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, కార్యదర్శులు సూత్రపు శీను, మల్లం మల్లేష్, సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సింగారపు సురేష్, సురేతాలూరి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, లౌడియా శ్రీనివాస్, భరతం రాజు, ఉల్లెంగుల రాజు, కందుకూరి వెంకన్న, బొమ్మనపల్లి జయప్రకాష్, తౌడుశెట్టి శ్రీనివాస్, గుగులోతు వెంకన్న, అనిల్, యువ నాయకులు కుడికాల సుధీర్, తేజావత్ వంశీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యాశాల





**తొలి అక్షరం/వలిగొండ జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మండల ఎన్నికల ప్రభారీగా హాజరు కావడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపిటిసిలు, జెడ్పిటిసి స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టి, వారి గెలుపుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై కష్టపడి పని చేసి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కార్యకర్తల బంధువులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు బందారపు లింగ స్వామి , రాచకొండ కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి వెంకటేశం, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, పాక పుల్లయ్య, బంధారపు రాములు, మంద నరసింహ, మాజీ అధ్యక్షులు రామ నర్సు,మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మచ్చగిరి, మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు కొత్త రామ చంద్రు, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, పెద్ద కిట్టు, వెంకటేశం, జంగయ్య, మహేష్, కుమారు స్వామి, లాలయ్య , రమేష్, దానయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి గుప్త దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ మంగళవారం(జూలై 29న)రోజున కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా సముద్రాల రవి గుప్త దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు.



## బోగస్ పెన్షన్ల తొలగింపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: ఎన్పి ఆర్డి

**● బోగస్ పేరుతో అర్హుల పెన్షన్లు తొలగిస్తే ఉద్యమమే..!**

**● నిజమైన లబ్ధిదారులపై అన్యాయం జరగితే ఊరుకోం**

**● ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరుకొని రాజు హెచ్చరిక**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** బోగస్ పెన్షన్ల తొలగింపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) స్వాగతించింది. అయితే, అదే పేరుతో అర్హులైన లబ్ధిదారుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర నిరసనలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది.రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కోని రాజు సోమవారం విలేకరులతో మాట్లాడారు. చేయూత పెన్షన్ పునఃసమీక్షలో పేస్ రికగ్నిషన్‌ను తప్పనిసరి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రంగా బాధపడుతున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, అనారోగ్యం, ఉపాధి కోసం వలసలు వెళ్లిన లబ్ధిదారులు ఈ ప్రక్రియలో పాల్గొనలేకపోతున్నారు. దీని వల్ల నిష్కారణంగా వారి పెన్షన్లు నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.67 లక్షల మంది లబ్ధిదారులు పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో 22.72 లక్షల మందికి పోస్టల్ ద్వారా, 19.95 లక్షల మందికి బ్యాంకు ద్వారా పెన్షన్లు పంపిణీ అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతినెలా సుమారు రూ. 1,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తోంది.ఇప్పటికే బ్యాంకు ద్వారా మూడు నెలలు డబ్బు డ్రా చేయని వారి పెన్షన్లు నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని వారు గుర్తు చేశారు. పేస్ రికగ్నిషన్ చేయలేకపోయిన అర్హుల పెన్షన్లు కూడా రద్దు చేస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనారోగ్యం, వలసలు వంటి కారణాలతో రికగ్నిషన్‌కు హాజరు కాలేకపోయిన వారికి మినహాయింపులు ఇవ్వాలి. లేకపోతే ప్రత్యామ్నాయ పద్ధతులు చేపట్టాలి. అర్హులు బాధితులుగా మారే పరిస్థితి తలెత్తితే ఉవ్వెత్తున ఉద్యమ పోరాటం చేస్తామని జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

## మా కాలనీలో కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయండి..

**● దొంగల బెడదతో భయందోళనకు గురౌతున్నాం**

**● మున్సిపల్ కమిషనర్‌తో సాయిబాబా కాలనీ ఫేజ్ 2, అరుణోదయ కాలనీ వాసుల వేడుకోలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28 :** మున్సిపల్ 6 వ వార్డులో గల సాయిబాబా కాలనీ ఫేజ్ 2 మరియు అరుణోదయ కాలనీ కనీస సౌకర్యాలు కల్పించాలని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.. కాలనీలలో మేమే స్వయంగా కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసుకున్నామని, వాటికి వీధి దీపాలు సరిగ్గా ఏర్పాటు చేయాలని, కాలనీ లలో నిత్యం దొంగ తనాలు జరుగుతున్నాయని, వీధిదీపాలు పెద్దవి ఏర్పాటు చేయాలని కోరారు. అలానే రోడ్లు వర్షాలకు నడలేని దుస్థితి ఉందని, మురుగు నీరు కూడా పోయే పరిస్థితి లేదని, డ్రైనేజ్ లు, రోడ్లు కోడా వేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కటిక శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లికార్జున రెడ్డి, పాండు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని అస్పృష్యాత వివక్షతను అణచివేతను తొలగించాలని ప్రజావాణిలో వినతిపత్రం

**● అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి అందచేత**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చెప్పినట్టుగా ఈ దేశంలోగాని రాష్ట్రంలోగాని జిల్లాలోగాని సమాజ ంలో ఇంకా జరుగుతున్న అసమాన తలు మరియు అంటరానితనాన్ని అస్పృశ్యత వివక్షతను అణచివేతను తొలగించాలని సోమవారం రోజు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డికి , ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చి రూపుమాపడానికి ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశాము. ప్రతి మండలంలోని ప్రతి నెలలో జరిగే పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండలాల్లోగాని గ్రామాల్లోగాని జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఆ సమావేశాల్లో పాల్గొని సమాజంలో జరుగుతున్న అసమానతలు గురించి మరియు అంటరానితనాన్ని అస్పృత వివక్షత గురించి వివరించి ప్రజలను చైతన్య పరచాలని ఈ సందర్భంగా వారికి వినతిపత్రం ఇచ్చి కచ్చితంగా అమలు చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించినవి వారికి సంబంధించిన వివిధ సమస్యలు పరిష్కరించడానికి ప్రజావాణి లాగా ప్రతి నెలలో ఏదో ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నీ సాల్వ్ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోళ్ల జాంగిర్ మాదిగ, టౌన్ అధ్యక్షులు బండారి శివశంకర్ మాదిగ, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్ మాదిగ, అందె సాయి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 8000 కోట్లు విడుదల చేయాలని మహాధర్నా

**● భువనగిరిలో 5000 మందికిపైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో ● భువనగిరిలో దద్దరిల్లిన విద్యార్థుల ధర్నా గవ్వల భరత్ కుమార్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో వేల మంది విద్యార్థులతో మహా ధర్నా..... జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు ఆదేశం అనుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్. స్కాలర్షిప్ల ఫీజు బకాయిలు హాస్టల్ సొంతభవనాలు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని గవ్వల భరత్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ గౌట్ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది. ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు



ఎనిమిది వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి. సంక్షేమ హాస్టల్సుకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి. మెస్ చార్జీలు పెంచాలి. విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి. 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రాగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి. ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది. గ్రూప్1,2,3, పోస్టుల టీఎస్ నుండి టిజీకి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్క్రైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది. ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది. ఆర్ కృష్ణయ్య కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కుతుంది. రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదగకుండా కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు. ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి. పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి. జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి. లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు ఆపుచేసి ప్రభుత్వాన్ని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష, మనీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చావులన్ని ప్రభుత్వ హత్యలే...

**● ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్**

**● విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కుంటబడి స్కూల్ ని సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు. ఈ మధ్యకాలంలో వరుస ఫుడ్ పాయిజన్లు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. అలాగే ఫుడ్ పాయిజన్ ద్వారా చనిపోతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు. తెలంగాణలో ఇటీవలి ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు ప్రజలలో ఆందోళన కలిగించాయి. ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం మరియు ఆహార భద్రతా ప్రమాణాలను సరిగా అమలు చేయకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణాలు ఫుడ్ పాయిజనింగ్ సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను విశ్లేషిస్తూ, వాటిని నివారించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలి. తెలంగాణలో, గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు తరచూ నమోదవుతున్నాయి. నిర్మల్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 10 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం కారణంగా అస్వస్థతకు గురయ్యారు. అసమర్థంగా వండిన ఆహారం, సరైన అవగాహన లేని సిబ్బంది ఈ ఘటనలకు కారణమని తెలుస్తోంది. అదేవిధంగా, నాగర్కర్నూల్లో జరిగిన ఒక ఘటనలో 150 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు, కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు... విద్యార్థులు వరుస పాయిజన్లతో చనిపోతా ఉంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో వివరణ ఇవ్వాలి అలాగే విద్యాశాఖకు ఒక మంత్రిని కేటాయించి గురుకులాలలో పర్యటించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలి అక్కడున్నటువంటి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలి అని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు ఖయ్యూం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్పై క్వార్టర్లీ సమీక్ష సమావేశం

**● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 28:** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో హెచ్ఐవి / ఎయిడ్స్ నియంత్రణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ అధ్యక్షతన క్వార్టర్లీ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, హెచ్ఐవి నిర్ధారణ, చికిత్స, అవగాహన కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఐవి పాజిటివ్ కేసుల వివరాలు, వారు పొందే సేవలు, ART సెంటర్ల పనితీరు, టార్గెట్ గ్రూపులకు (F-SW, MSM, TG, Migrants) అందజేసే సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, నిర్దిష్ట గమ్యాల ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కే జ్యోతి, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ సారయ్య, సిపిఓ మహేష్,ఐ సి టి సి స్టాఫ్ రమేష్, ఎన్జీవోస్, లింక్ వర్కర్స్ పాల్గొన్నారు.

## అక్కను హతమార్చిన తమ్ముడు కొత్తూరు మండలం వెంజర్ల గ్రామంలో తీవ్ర విషాదం

**● అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు పెంజర్ల గ్రామస్తులు**

**● హత్య కేసును దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలియజేసిన కొత్తూరు పోలీసులు**



**తొలి అక్షరం/కొత్తూరు, జులై 28:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ (42)కు ఇద్దరు సంతానం కూతురు రుచిత మరియు కుమారుడు రోహిత్ అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రాఘవేందర్ ఒక్కగానొక్క కూతురు రుచిత తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మంచం పై చనిపోయి




ఉన్నట్టు గమనించిన ఇరుగుపొరుగు వారు తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు వచ్చి చూసేసరికి రుచిత మిగతజీగా మంచం పై పడిపోయి ఉన్నట్లు గమనించారు. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం అందించారు. అయితే తమ కుమారుడు రోహిత్ ఈ దారుణానికి పడపడినట్లు తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా రోహిత్ పరారీలో ఉన్నట్లు తెలిసింది. కేసు దర్యాప్తులో భాగంగా రోహిత్ ను వెతికి పట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు పోలీసులు మీడియాకు సమాచారం అందించారు. దర్యాప్తులో భాగంగా పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కొత్తూరు ఎస్సై తెలియజేశారు.

## రామన్నపేట- పెద్దకాపర్తి బీటీ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేయాలి

**● కొమ్మాయిగూడెం గ్రామస్తుల నిరసన- ఆర్అండ్బి డిఈకి వినతి**





**తొలి అక్షరం/రామన్నపేట జులై 28:** రామన్నపేట నుండి పెద్దకాపర్తి వరకు ఉన్న గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న బిటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలతో రోడ్డుపై నిరసన తెలిపి అనంతరం ఆర్,బి డిఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డిఈ సురేందర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ప్రధానమైన రహదారి గుంతల మయంగా మారడంతో రాత్రి వేళల్లో లోతైన గుంతల మధ్య ద్విచక్ర వాహనాలు పడి ప్రమాదాలు జరుగుతున్నవని, ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన చలనం లేకుండా పోతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడవద్దని తెలియజేశారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని, నూతన రోడ్డును కూడా నిర్మించాలని అన్నారు. స్పందించిన డిఈ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తాత్కాలిక మరమ్మత్తులు చేస్తామని రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే ప్రతిపాదన పంపామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు ఎర్ర కాటమయ్య, బాలగోని నరసింహ, గోపగోని సహదేవ, పొట్లచెరువు నాగయ్య, శనగంద వెంకటేశ్వర్లు,ఎర్ర రామలింగం, గుజుల సంజీవరెడ్డి,గుణగంటి మల్లేశం, గోలి అంజయ్య, చానకొండ రామచంద్రం, జల్లెల మల్లేశం, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి స్వామి, బాత్క బిక్షం, బత్క మారయ్య, తీర్పాల మల్లయ్య, ఆకిటి సత్తయ్య, కల్లూరి మల్లేశం,ఎర్ర సత్తయ్య,ఎర్ర అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## హరిత మహోత్సవం సంబరాలు

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత... దైద వెంకన్న..**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 28:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రామస్ ఉర్దు మీడియం స్కూల్లో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సీఐఓ) ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవం ఘనంగా జరిగింది.ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ సహకారంతో మొక్కలు ఇచ్చారు.ఇషరత్ ఆరా మాట్లాడుతూ రాబోయే భావితరాల కోసం మేము మొక్కలు నాటాలని లక్ష్యంతో రామాస్ స్కూల్లో మొక్కలు నటమని అన్నారు.ఒకనాడు జనం తక్కువగా ఉండి చెట్లు ఎక్కువగా ఉంది. ఆక్సిజన్ ఎక్కువగా వచ్చేదని తెలిపారు.రోజు, రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించకుంటే స్కూల్ పిల్లలు బ్యాగులు ఎలా మోస్తున్నారో ఆక్సిజన్ సిలిండర్ పెట్టుకొని తిరిగే రోజులు దగ్గరలోనే ఉందన్నారు.అందుకే మా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నటుతున్నమని అన్నారు.మాకు సహకరించిన హెచ్ఎం వెంకటేశ్వరావు ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఓ ఇంచార్జీ ఇఫాత్ పర్ హిన్,జమతే ఇస్లామీ భాద్యులు,ఆసియా ఖాతున్,హాబీబ,రూబ్న్ ఫాతిమా,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నిషాత్ ఫాతిమా, టీచర్స్ యం న్ స్వామి, అజిమొద్దీన్,రజిమొద్దీన్,రాజు,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి



**తొలి అక్షరం/కాజీపేట, జులై28:** బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులతో కలిసి కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా నార్ల గిరి రామలింగం మాట్లాడుతూ రహదారులపై కూరగాయలు విక్రయించడం వలన రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని అలాగే మార్కెట్లో వ్యాపారం చేస్తున్న వారికి వ్యాపారం సరిగా జరగడం లేదని ఎన్నోసార్లు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చామని కమిషనర్ దుకాణాలను తొలగిస్తామని అన్నారు.హామీఇచ్చి నెలలు గడుస్తున్న అధికారులు స్పందించకపోవడంతో మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడించామని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్ల పైన దుకాణాలను తొలగించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ అధ్యక్షులు బిక్షపతి, ఏసు,విజయ్,చిన్న,సాంబన్న, నాగరాజు,అనిల్,చాంద్ పాషా,నర్సింగ్ గౌడ్, భగవాన్ ఉపాధ్యాయ, కొమరమ్మ, కళ,లక్ష్మి, భూలక్ష్మి, రాజేశ్వరి, వెంకటమ్మ,జయమ్మ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ కార్యక్రమాన్ని పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 28:** రామన్నపేట సబ్ పోస్ట్ ఆఫీస్ లో చేయూత పెన్షన్స్ పేస్ ముఖం గుర్తింపు పద్ధతి ద్వారా పెన్షన్స్ పంపినిని పర్యవేక్షణ చేసిన ఎంపీడీఓ రాములు, టీజీ ఆన్లైన్ సి ఓ ఆర్డినేటర్ అంజయ్య పోస్టల్ సిబ్బంది ఎస్ పి ఎం మనోహర్, మతిన్ పాల్గొన్నారు.బుడిగజంగాల కాలనీ రామన్న పేటలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించినారురామ న్నపేట ఎస్సీ హాస్టల్ ను పర్యవేక్షించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అన్ని రకాల వసతులు ప్రభుత్వ హాస్టల్లో కల్పించాలని తెలిపినారు



# క్యూఆర్ కోడ్ వల్ల ఆటో ప్రయాణం సురక్షితం

- క్యూఆర్ కోడ్ సాంకేతిక వ్యవస్థ ప్రారంభించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్..
- మై ఆటో ఇస్ సేఫ్ - మహబూబాబాద్ జిల్లా ప్రజలకు మహిళలకు భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ వినూత్న చర్య.



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 28:** మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు, జిల్లా పోలీస్ శాఖ త్వరలో ప్రారంభించబోయే క్యూ ఆర్ కోడ్ (మై ఆటో ఇస్ సేఫ్) పై సోమవారం రోజు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశానుసారం జిల్లాలోని ఆటో రిక్షా, డ్రైవర్స్ అందరితో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది "మై ఆటో ఇస్ సేఫ్" అనే క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల పై పూర్తి అవగాహన కల్పించి,టౌన్ పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలని సూచిస్తూ, రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. 1) ఆధార్ కార్డ్ 2) ఆర్సి కార్డ్ 3) రెండు పాస్ ఫొటోస్ 4) మొబైల్ నెంబర్ తో టౌన్ పోలీస్ స్టేషన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న, ఆటో రిక్షాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు జత చేయ బడతాయి. ప్రయాణం చేసే మహిళలకు, పిల్లలకు, వృద్ధులకు, సురక్షితమైన, నిబంధనల మేరకు నడిచే రవాణా సేవలు అందించాలన్నది. ముఖ్య ఉద్దేశమని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వాహనాల కు క్యూఆర్ కోడ్ ద్వారా, డ్రైవర్ పూర్తి బయోడేటా, రిజిస్ట్రేషన్ వివరాలు, ఎమర్జెన్సీ కాల్, ఎస్ ఎం ఎస్ ద్వారా తక్షణ సహాయం, ప్రస్తుతం ప్రయాణిస్తున్న ఆటో లైవ్ లొకేషన్ సమాచారాన్ని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు పంపించే వ్యవస్థ, తప్పుగా ప్రవర్తించిన డ్రైవర్ పై తక్షణ ఫిర్యాదు చేసుకునే అవకాశాలా వంటి సేవలు ఉండును. ప్రయాణించే ప్రయాణికులు అధికారిక గుర్తింపు ఉన్న ఆటోలను మాత్రమే ఎంచుకోవాలి, పరిమితికి మించి ప్రయాణించ కూడదు, డ్రైవర్ యూనిఫాం ధరించి ఉండి, క్యూఆర్ కోడ్ ఉండే ఆటోలకే ప్రాధాన్యం ఇవ్వాలి , ఈ విధానం ద్వారా మహిళల భద్రత, మహిళలు ప్రయాణిస్తున్నప్పుడు అనుమానాస్పద డ్రైవింగ్, అసభ్య ప్రవర్తన, లేదా వేధింపులు ఎదురైనప్పుడు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తక్షణమే ఫిర్యాదు చేయగలరు. సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరి తక్షణ స్పందన కోసం ప్రత్యేకంగా లైవ్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది. ప్రమాదంలో ఉన్నవారి రక్షణ సులభం అవుతుంది. పోలీస్ శాఖ ప్రజలకు కొన్ని సూచనలు 1.ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలి 2.డ్రంక్ అండ్ డ్రైవ్, 3.ర్యాష్ డ్రైవింగ్, 4.హిట్ అండ్ రన్ వంటి చట్టవ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆటో డ్రైవర్ భద్రత, బాధ్యత, మరియు సమాజ పట్ల కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు.రూరల్ సీఐ సర్వయ్య, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, కానిస్టేబుల్స్ ప్రశాంత్ ,అశోక్ డి టి ఓ అధికారులు, పోలీసు సిబ్బంది, ఆటోయజమానులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్లో రాత్రి నిదురించిన ఎంపీఓ జూలురు పద్మావతి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో సోమవారం రోజు మండల పరిషత్ అధికారిని జూలురు పద్మావతి సందర్శించి రాత్రి నిదురించడం జరిగింది. హాస్టల్లో విద్యార్థుల మేను రోజు వారిగా సక్రమంగా అమలు జరుగుతున్నదా అని విద్యార్థినీలకు సౌకర్యాలను సమకుర్చీన విధానాన్ని హాస్టల్లో వార్డెన్తో కలిసి పరిశీలించి విద్యార్థినీలతో మేను సౌకర్యలపై మాట్లాడారు సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎండీ జావేద్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో, కిడ్నీ సంబంధిత ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్న యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి గ్రామనికి చెందిన ఎండీ జావేద్ ని సోమవారం రోజున ఆసుపత్రిలో పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మరియు సంతోష్, స్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా అల్లం అనిల్ కుమార్ గౌడ్ నియామకం



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** భారతీయ జనతా పార్టీ షాద్‌నగర్ మున్సిపాలిటీ నూతన కమిటీలో బిజెపి ఉపాధ్యక్షుడిగా నన్ను నియమించినందుకుజిల్లా అధ్యక్షులు శ్రీ పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కి,పట్టణ అధ్యక్షులు హరిభూషణ్‌కిహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.పార్టీ పట్ల నా నిబద్ధతను కొనసాగిస్తూ,మీ అందరి సలహాలు – సూచనలతో బీజేపీ చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, పార్టీ సిద్ధాంతాలు, నియమాలకు కట్టుబడిపక్షపాతం లేకుండా గెలుపు లక్ష్యంగా పని చేస్తానని అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న ప్రైవేటు టీచర్‌కు ఆర్థిక సహాయం




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 28:** మహబూబాద్ కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ లో పనిచేస్తున్న మహిళా వార్డెన్ ఎలేంద్ర కు తన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని చెప్పడంతో మానవతా దృక్పథంతో మహబూబాబాద్ డిస్టిక్ ప్రైవేట్ స్కూల్లో పని చేస్తున్న టీచర్స్ అందరు కలిసి ఆ కుటుంబానికి తోచినంత సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మహబూబాబాద్ డిస్టిక్ ప్రైవేట్ స్కూల్ టీచర్ తరపున డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గండు మురళి,వర్సటైల్ స్కూల్ డైరెక్టర్ ఖలీద్ పాషా ఆధ్వర్యంలో ఎలేంద్ర వార్డెన్ కు ఇవ్వడం జరిగింది.మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ లో పనిచేస్తున్న టీచర్లకు ప్రైవేట్ టీచర్ అసోసియేషన్ ఎప్పటికీ అండగా ఉంటుందని ప్రతి ఒక్కరిలో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గండు మురళి ,వర్సటైల్ స్కూల్ డైరెక్టర్ ఖలీద్ పాషా, మహిముది, వినోద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం

# ఎవరు..?

- ఈ పోలీసులకు ఏమైంది..
- ఘటనకు పక్షం రోజులు..
- ఎటూ తేల్చని పోలీసులు..
- షాద్ నగర్ జర్నలిస్టు కేపీ వాహనం దాడిపై సాగుతున్న విచారణ..!
- ఇంతవరకు దోషులు ఎవరో తేల్చని ని వైనం..ఆగ్రహిస్తున్న జర్నలిస్టు సంఘాలు..
- పోలీసులు ఒత్తిడిలకు లొంగుతున్నారా..?
- ఎటూ తేల్చకపోవడం పై పలు అనుమానాలు..
- నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ ఇప్పటికే కాంగ్రెస్, టిడిపి, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, ప్రజా, జర్నలిస్టుల డిమాండ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** దుండగులు వచ్చారు.. అర్ధరాత్రి వేళ మహేంద్ర తార్ జీపుని ధ్వంసం చేశారు.. దర్జాగా తమ దారిన తాము వెళ్లిపోయారు.. పోలీసులూ వచ్చారు.. తమదైన శైలిలో విచారణ చేశారు.. ఇదంతా జరిగి 15 రోజులు పూర్తయింది.. ఇప్పటిదాకా జీపు పై దాడి చేసింది ఎవరో.. ఏ కారణంతో చేశారో.. తెలలేదు. జర్నలిస్టులపై దాడులు సీరియస్ గా తీసుకుంటామని, ఇలాంటి వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వాలు చెబుతున్నాయి. కానీ పోలీసుల తీరు మాత్రం యధావిధిగా ఉంది.. జర్నలిస్టులకే ఈ పరిస్థితి ఉంటే సామాన్యుల సంగతి ఏమిటన్నది? ప్రస్తుతం ఎదురవుతున్న ప్రశ్న. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్రస్థాయి జర్నలిస్టు నాయకుడు ఎండి ఖాజాపాషా (కేపీ) ఇంటి వద్ద నిలిపిన జీపు వాహనాన్ని దుశం చేసిన ఘటనలు నేటికీ నిందితులు ఎవరో తెలవలేదు. **ఒక్కసారి ఘటన.. తర్వాత పరిణామాలను పరిశీలిస్తే.. ఇదీ ఘటన..** వార్త అదేవిధంగా హలో షాద్ నగర్ ద్వారా నిజాలను నిర్భయంగా రాసే షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ ఇంటి వద్దకు ఈనెల 13 వ తేదీన అర్ధరాత్రి 12.07 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. ఇంటి బయట మైదానంలో పార్కింగ్ చేసి ఉన్న అతని వాహనాన్ని వెనుక భాగం, ముందర అద్దాన్ని ధ్వంసం చేశారు. సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లింది. మరుసటి రోజు ఇది గమనించిన కేపి 14వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రొబెషనరీ ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ నిర్వహించాడు. ఎవరిపైన అనుమానం ఉందా.. ఈ మధ్యకాలంలో ఏమేమి వార్తలు రాశారు.. పార్టీలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి.. కాలనీ వాళ్లతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి.. మీ మీద ఎవరికైనా కోపంగా ఉందా.. ఇలాంటి ఎన్నో ప్రశ్నలను సంధించారు. కేపీ తన అనుమానాలను వారికి స్పష్టంగా వినిపించారు. కట్ చేస్తే.. **చర్యలు ఎక్కడ..?** ఈ సంఘటన విషయంలో ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు పోలీసుల ద్వారా కనిపించలేదు. సంఘటన అనంతరం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తోపాటు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ , రఘు, బిజెపి నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కార్మిక నేత పినపాక ప్రభాకర్, సిపిఎం నాయకులు ఎన్ రాజు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు ఇలా చాలామంది వచ్చి పరామర్శించి వెళ్లారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులు కేసు విచారణ ఏమైందంటూ ప్రశ్నిస్తున్నారు. కానీ పోలీసులు మాత్రం ఇప్పటిదాకా దీనిపై ఎలాంటి అతిగతి లేదు. నిజాలను ఇప్పటిదాకా నిగ్గు తేల్చలేదు. అసలు పట్టణంలో ఏం జరుగుతోంది.. కేసు పురోగతి ఎందుకు ప్రశ్నార్థకమవుతుంది.. ఈరోజు వాహనంపై దాడి జరిగింది.. రేపు మనిషి పై దాడి జరిగితే పరిస్థితి ఏమిటి.. అప్పుడు కూడా ఇలాగే చూసి చూడనట్లు వదిలేస్తారా.. అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటిదాకా ఈ కేసు మిస్టరీ గానే ఉండడం పలు అనుమానాలకు దారితీస్తుంది. అంతకుముందు కొంతమంది నాయకులు కేపీపై రాజకీయ గడ్డి పెట్టుకున్నారు, ఇటీవల రాసిన కొన్ని వార్తలు సం చలనంగా మారాయి. దాడులు జరిగాయా..? లేక కేపికి ఎవరైనా వృత్తిపరంగా శత్రువులు ఉన్నారా? ఈ ఘట నకు ముందు ఏవైనా సంఘటనలు చోటుచేసుకున్నాయా లాంటి అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు వాటిలో ఫిర్యాదులు అది కూడా ఎటు తేలకుండా ఉండిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా మీడియాపై దాడులు జరుగుతు న్నాయి. అదే సమయంలో కేపీపై కూడా దాడి జరిగింది ఒక కారణమైతే కక్షపూరితంగా ఎవరైనా వ్యవహరించారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం కొందరు రాజకీయ పార్టీ నాయకులు ఈ అంశంలో కొత్త వాదనలు అనుమానాలు వినిపిస్తుండడంతో అసలు ఈ సంఘటనకు కథా స్క్రీన్ ప్లే డైరెక్షన్ ఎవరు ఏం జరుగుతుంది ఎవరు చేస్తున్నారు అన్న వాస్తవాలు పోలీసులు నిజాలు తేల్చాలి.






MMD-GEN-PUB-ABOVE 5 YRS
Indian Bank
MAHABOOBABAD
Deposit Receipt
TDR No. 123/MTDK 0715073 3955272
Ms. Aqsaa Tamkeen / Received from
5-4-68, Kankara Board, LIC Office, Mahabubabad, Telangana 506101
Rupees Two Lakh Only
TERM DEPOSIT
INR 2,00,000***
2191 Days 6.0000%
28/07/2025
28/07/2031
INR 2,85,901***
SELF
Mohammad Naseema Begum
Annualised Yield 7.16 %
For Indian Bank
Authorised Signatories

## అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 28:** తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల,కళాశాల తొర్రూరులో అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయురాలు ఫాతిమా బేగం , టి.జి.టి.ఉర్దూ , ఏప్రిల్ నెలలో అకస్మాత్తుగా మరణించగా టిమిరీస్ సంస్థలో పనిచేస్తున్న ఉర్దూ విభాగపు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు ఇతరులు చేసిన సహాయముతో అక్షరాల 2 లక్షల రూపాయలను పోగు చేసి సోమవారం దివంగత ఉపాధ్యాయురాలు కూతురు అక్సా థంకీన్ పేరుతో ఇండియన్ బ్యాంక్ మహబుబాబాద్ యందు ఫిక్స్ డిపాజిట్ చేయించినారు. అట్టి పత్రాలను మహబూబాబాద్ మైనారిటీ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్.జి. శ్రీనివాసరావు చేతులు మీదుగా అందించినారు. మహోన్నత కార్యక్రమాన్ని పూర్తి చేయుటకు సహకరించిన తొర్రూరు ప్రిన్సిపల్ వనజతో పాటు ఇతరులకు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సల్మాన్ ఖుర్షీద్,అస్మా,సాదత్ సిద్ధిఖా,రేణుక, ఉమ్మి హాని,మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కళారత్న అవార్డు అందుకున్న మానుకోట పట్టణవాసి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 28:** మహబూబాబాద్ పట్టణంలోని కన్నన్న కాలనీ కి చెందిన కేదాసు రమేష్ జాతీయ కళా రత్న అవార్డు ఆదివారం వరంగల్ వాగ్దేవి కళాశాలలో అందుకోవడం జరిగింది. మహబూబాబాద్ పట్టణానికి చెందిన కేదాసు రమేష్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నాడు. గత 30 సంవత్సరాలుగా వేలాది పాటలు రచించి పాడడం జరిగింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ధూమ్ దాంలు నిర్వహించి వేలాది మందిని చైతన్యం చేయడం జరిగింది. తన గాత్రం ద్వారా క్యాసెట్ లుగా పాటలను లక్షలాది మంది వినడం జరిగింది.సేవలు గుర్తించి జాతీయస్థాయిలో సఫల్ ఫౌండేషన్ గుర్తించి ఈ అవార్డు అందజేయడం జరిగింది.వాగ్దేవి కళాశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో అధ్యక్షుడు వల్లంపట్ల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కేదాసు రమేష్ ను అభినందించారు.



## మంజీరాలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**తొలి అక్షరం/పాపన్నపేట జూలై 28:** స్నేహితులతో కలిసి సరదా గా ఈతకు వెళ్లిన యువకుడు మంజీరా నది లో గల్లంతైన సంఘటన మండల పరిధిలోని రామతీర్థంలో ఆదివారం సాయంత్రం సమయంలో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే మండల పరిధిలోని బాచారం గ్రామానికి చెందిన శైబాజ్ 25 ఆది వారం మధ్యాహ్నం సమయంలో స్నేహితులతో కలసి రామతీర్థం బ్రిడ్జి వద్ద మంజీరా నదిలో సరదాగా ఈతకు వెళ్లారు. ప్రమాదవ శాత్తు శైబాజ్ నీటిలో మునిగిపోయాడు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నదిలో నీటి ప్రవాహం ఉండడంతో చాలా దూరం వరకు కొట్టుకు పోయాడు. ఆదివారమే సంఘటన స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీం మధ్యాహ్నం కోసం గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేదు. చీకటి పడడంతో గాలింపు చర్యలు ఆపేసి సోమవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేయగా చాలాసేపటికి మృతదేహం లభ్యమైనది సంఘటనపై కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు

# మానసిక ధైర్యమే కాపడుతుంది: మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**● జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు ఖాజా పాషా (లడ్డు)కు పరామర్శ**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** మనిషి మానసికంగా ధైర్యంతో ఉండాలి కొన్ని సందర్భలలో ధైర్యమే మనల్ని కాపడుతుందని అని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన షాద్ నగర్ జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)ను పరామర్శించారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని జర్నలిస్ట్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదం సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వాహనాలు నడిపే సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి మీడియా మిత్రులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్ 9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్.బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్,శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు,బాదేపల్లి గోపాల్ గౌడ్, రవీందర్ రెడ్డి,తుప్పర రవీందర్, లింగారెడ్డి గూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విలువలను బిఆర్ఎస్ దిగజార్చుతుంది: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● బీజేపీ వంకర టింకర సమాధానాలు మానేసి బిసి బిల్లు ప్రవేశపెట్టాలి ● పార్టీ మెప్పు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ని వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గు చేటు అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 28:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... మంచి సంస్కృతి కి, విలువలకు, పోరాటానికి నిలయమైన తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది మీ లాంటి వారి రౌడీ ఇజం చూడటానికి కాదన్నారు. బి ఆర్ ఎస్ అధికారం కోసం చేసే ఆకృత్యాలు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. తెలంగాణ వచ్చింది ఒక్క పార్టీ వల్లనో కాదన్నారు. ఎందరో బలిధానాల ఫలితమే తెలంగాణ అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చేసే ఆకృత్యలపై న్యాయపరంగా పోరాడతామన్నారు. బిసి కల కోసం 42% రిజర్వేషన్ పట్టుబట్టి ముఖ్యమంత్రి పోరాడుతున్నారు. బిల్లు చెయ్యాల్సిన బీజేపీ పార్టీ వంకరటింకార సమాదానలు చెబుతుందన్నారు. చేతనైతే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.ఈ మీడియా సమావేశం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, బస్వం అప్ప, బాలరాజ్, శ్రీను నాయక్,రఘు నాయక్, పురుషోత్తం రెడ్డి,ఖదీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు లోడి లక్ష్మమ్మ కుటుంబానికి కెహెచ్చార్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

**● అందించిన కెహెచ్చార్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 28:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మరియు గ్రామం మధిర కామునిగూడెంకు చెందిన లోడి లక్ష్మమ్మ కుటుంబానికి కెహెచ్చార్ ఫౌండేషన్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఆత్మకూరు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరె వెంకటయ్య, నాయకులు కోరే బిక్షపతి ఎండి అజీముద్దీన్, నాతి రాజు,సోలిపురం ఉపేందర్ రెడ్డి, ఎలిమినేటి ఎల్లెందర్, లోడి మధు, కొండపల్లి అబ్బ సాయిలు, లోడి (మెంబర్)మల్లయ్య, లోడీ పరశురాములు, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, మాద బిక్షపతి, తీగల రాములు, లోడి పెంటయ్య, కొమ్మరాజుల శీను, మాదా బిక్షపతి, లోడి ఉపేందర్, వరికుప్పల మల్లేష్, లోడి మల్లయ్య, లోడి మధు, లోడి స్వామి, లోడి మల్లేష్, శ్రీశైలం, లోడి మల్లయ్య, లోడి అయిలయ్య, బీసీ శంకరయ్య, లోడి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా చెట్లు నరుకుతూ జర్నలిస్ట్‌ను బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

**తొలి అక్షరం/కొందుర్గు, జులై 28:** అక్రమంగా చెట్లను నరికి అక్రమంగా తరలిస్తూ వ్యాపారం చేస్తు జర్నలిస్టును బెదిరించిన ఇద్దరూ వ్యక్తులపై కొందుర్గు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాద్ నగర్ కు చెందిన ఓ విలేఖరి కొందుర్గు నుండి షాద్ నగర్ వైపు వెళ్తుండగా శ్రీరంగాపూర్ గ్రామ సమీపంలో ఓ లారీలో అక్రమంగా చెట్లు నరికి ఏలాంటి పర్మిషన్ లేకుండా అబ్బాస్ అలియాస్ సలీం, మరియు రజాక్ అనే వ్యక్తులు తరలిస్తున్న విషయాన్ని గమనించిన ఆ జర్నలిస్ట్ చెట్లు నరుకుతున్నారు మీ వద్ద ఏమైనా చెట్లు నరకానికి పర్మిషన్ ఉందా అని అడగడంతో వారు నోరు మెదపకపోవడంతో ఫారెస్ట్ అధికారులకు పిర్యాదు చేసారు. పిర్యాదు చేసిన జర్నలిస్టును ఆ వ్యక్తులు బెదిరించారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నటు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 28:** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సీరోలు మండలం, కాంపెల్లి గ్రామానికి చెందిన పుల్సాని రజిత, పుల్సాని శశిరేఖ తమ భూమి పి.ఓ.బి లో ఉందని అట్టి దాని నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని కోరారు.జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా ఎంపిక అయిన విద్యార్థులకు వెంటనే కార్పోరేట్ స్కూళ్ళలో అడ్మిషన్ ఇప్పించాలని, వారికి కావలసిన పుస్తకాలు, ఇతర వస్తువులు ఎలాంటి రుసుం లేకుండా ఇప్పించాలని కోరారు.గార్ల మండలం మర్రిగూడెం, లోక్యాతండ కు చెందిన భూక్య కిషన్ తనకు ఉన్న భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు సర్వే డిపార్ట్మెంట్ వారు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చినప్పటికీ అట్టి భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అడ్డు పడుతున్నారని, తన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు పర్మిషన్ ఇవ్వగలరని కోరారు.నేరెడ గ్రామానికి చెందిన రైతులు గతంలో (1970-72) లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెం.545/1 లో గల 4 ఎకరాల 14 గుంటల భూమిని 47 మందికి సూమారు 14 గుంటల చొప్పున ఇచ్చారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, 2013-14 సం.లో మా పేర్లు రెవెన్యు రికార్డుల నుండి తొలగించారని అట్టి భూమి ప్రభుత్వ భూమి అని దుష్ప్రచారం చేస్తున్నారని తమరు మాకు న్యాయం చేయాలని కోరారు.బయ్యారం మండల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన సిరిగద్దె మంజుల తన భర్త ఇర్సులాపురం గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న క్రమంలో 2003 సం.లో మరణించారని తనకు ఎలాంటి జీవనాధారం లేదని తనకు బయ్యారం గ్రామ పంచాయతీలో నైట్ వాచ్ మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబందించి (169 ) వచ్చిన దరఖాస్తులను సంబందిత శాఖా అధికారులకు చర్యలకై ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, ఇంచార్జ్ డి.డబ్ల్యూఓ శిరీష, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం. యాదగిరి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారికి గుడ్‌న్యూస్..

**త్వరలోనే అందుబాటులోకి ఆ సేవలు!**

**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 28:** కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారికి గుడ్‌న్యూస్.. త్వరలోనే అందుబాటులోకి ఆ సేవలు!తెలంగాణలో కొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయంపై వైద్య, ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు రేషన్ కార్డుల్లో నమోదైన కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుతున్న సంగతి తెలిసిందే.అయితే 2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో ఉన్న మొత్తం 89.95 లక్షల రేషన్ కార్డులకు అనుబంధంగా 2.81 కోట్ల మంది పేర్లు ఆరోగ్యశ్రీ పోర్టల్‌లో నిక్షిప్తమయ్యాయి. వీరికి నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా నిబంధనల మేరకు ఉచిత వైద్య



సేవలు అందుతున్నాయి.కొత్తగా 6 లక్షల కార్డులు - 30 లక్షల మందికి అవకాశంఈ ఏడాది జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 6 లక్షల కొత్త కార్డులు జారీ కాగా, వాటితో కలిసి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 95.56 లక్షలకు చేరుకుంది.ఇందులో కొత్తగా చేరిన లబ్ధిదారుల సంఖ్య 30 లక్షలు. వీరి వివరాలు త్వరలో ఆరోగ్యశ్రీ పోర్టల్‌లోకి ఎక్కించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను తగిన ఆదేశాలు జారీ చేశారు.10.72 లక్షల మందికి సేవలు - రూ.1,590 కోట్ల బిల్లులు చెల్లింపుడిసెంబరు 2023లో ప్రభుత్వం మారిన తర్వాత ఆరోగ్యశ్రీ సేవల వినియోగం మరింత పెరిగింది. మంత్రి దామోదర వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకు 10.72 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు లభించాయి. ఈ సేవల కోసం ప్రభుత్వం ఆసుపత్రులకు మొత్తం రూ.1,590 కోట్లకు పైగా బిల్లులు చెల్లించినట్లు తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులు ఆసక్తితో ముందుకుప్రతి నెలా సగటున రూ.100 కోట్ల వరకు ప్రభుత్వం బిల్లుల చెల్లింపులు చేయడంతో ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 461 ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఆసుపత్రులు ఈ సేవలు అందిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన అన్ని ఔషధాలు కూడా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

# గోల్కొండ పరిధిలో చిరుత

**● సిసి కెమరాకు చిక్కిన దృశ్యాలు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై28:** నగర శివార్లలోని గండిపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు గతవారం రోజులుగా చుక్కలు చూపిస్తున్న చిరుత గోల్కొండ ఆర్మీ పరిధిలోని ఇబ్రహీంబాగ్‌లో ప్రత్యక్షమయ్యింది. లంగర్‌హౌజ్-నార్సింగి ప్రధాన రహదారిలో ఆర్మీ సెంటర్ సమీపంలో ఆదివారం రాత్రి చిరుతపులి రోడ్డు దాటుతుండగా గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా, సిసి కెమెరాలను పరిశీలించి నిర్థారణ చేసుకున్న పోలీసులు పరిసర ప్రాంతాలప్రజలను అప్రమత్తం చేశారు. గతవారం రోజులక్రితం మంచిరేవులలో ఓ కొండపై చిరుతపులి కూర్చోగా,సమీపంలోని ఓ విల్లా వాసులు గమనించి ఫోటోలు తీసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గ్రేహౌండ్స్ సమీపంలో 4 బోన్‌లు, సిసి కెమెరాలను ఏర్పాటు-చేశారు. వారంరోజులుగా పరిసర ప్రాంతాల్లో వెదికినా చిరుతపులి ఆచూకి లభించలేదు. అయితే, ఆదివారం రాత్రి ఇబ్రహీంబాగ్ సమీపంలో ప్రధాన రోడ్డు దాటుతుండగా ప్రయాణికుల కంటబడింది. దీంతో స్థానికప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంచిరేవుల, బైరాగిగూడ, నార్సింగి,ఇబ్రహీంబాగ్ పరిసర



ప్రాంతాల్లోనే చిరుతపులి సంచరిస్తున్నట్లు-గా అటవీశాఖ అధికారులు వలవేసి పట్టు-కునేందుకు మరిన్ని బోన్‌లు ఏర్పాటు-చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు,అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. చిరుతపులి సంచారం మంచిరేవుల,నార్సింగి వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మంచిరేవుల సమీపంలో ఉన్న పార్కుసైతం తాళం వేశారు. ఔటర్ సర్వీసు రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# దళిత యువకుడి దారుణ హత్య

**● ప్రేమ వ్యవహారమే కారణం**

**తొలి అక్షరం/చెన్నై,జులై28:** తమిళనాడులో 27 ఏళ్ల దళిత యువకుడిని దారుణంగా హత్య చేశారు. తూత్తుకుడికి చెందిన కవిన్ తిరునెల్వేలిలోని ఓ ప్రైవేటు- ఆస్పత్రి సమీపంలో హత్యకు గురయ్యాడు. కవిన్ ఒక ఐటీ- సంస్థలో పని చేస్తున్నాడు. అతడు కెటిసి నగర్‌లోని ఒక ప్రైవేటు- ఆస్పత్రిలో పని చేస్తున్న తన మాజీ స్కూల్ విద్యార్థిని రిలేషన్‌లో ఉన్నట్లు- సమాచారం. అయితే వీరిద్దరి వివాహానికి అమ్మాయి కుటు-ంబసభ్యులు అంగీకరించలేదు. కానీ, కవిన్ మాత్రం ఆ అమ్మాయినే పెళ్లి చేసుకువాలని పట్టు-దలతో ఉండేవాడు. దీంతో ఆదివారం ఆమెను కలిసేందుకు ఆమె పని చేస్తున్న ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఉన్న అమ్మాయి సోదరుడు సుర్జీత్.. కవిన్‌ని అడ్డుకున్నాడు. దీంతో వీరిద్దరి మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. కోపం భరించలేకపోయిన సుర్జీత్.. ఆస్పత్రికి 200 మీటర్ల దూరంలో కవిన్‌ను కొడవలితో నరికి హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత పాలయంకో-ట్ట÷టె పోలీసు స్టేషన్‌కి వెళ్లి సుర్జీత్ లొంగిపోయాడు. అయితే తమకు న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని తీసుకోమని కెవిన్ కుటు-ంబసభ్యులు ఆందోళన చేశారు. సుర్జీత్‌తో పాటు- పోలీస్ శాఖలో పని చేస్తున్న అతడి తండ్రి శరవణన్, తల్లి కృష్ణకుమారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు.



# మహిళా అభిమాని ఇచ్చిన

## రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగిచ్చిన సంజయ్ దత్!

బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ తన అభిమాని ఒకరు ఇచ్చిన రూ. 72 కోట్ల ఆస్తిని తిరిగి ఇచ్చేశారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు గతంలో ఒక అభిమాని ఇచ్చిన పదుల కోట్ల ఆస్తిని వారి కుటుంబానికి తిరిగి ఇచ్చానని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇది ఏడేళ్ల క్రితం జరిగింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న నిషా పటేల్ అనే అభిమాని అప్పట్లో తన ఎస్టేట్ మొత్తాన్ని సంజయ్ దత్ పేరు మీద రాశారు. ఆమె మరణించిన తర్వాత తన సంపద సంజయ్ దత్‌కు దక్కేలా వీలునామా రాశారు. సంజయ్ దత్‌కు అందేలా చూడాలని బ్యాంకులకు కూడా ఆమె సూచించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై సంజయ్ దత్ మాట్లాడుతూ, ఆ ఆస్తిని ఆమె కుటుంబ సభ్యులకే ఇచ్చేశానని ఇంటర్వ్యూలో చెప్పారు.



# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్



సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది. సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు– తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు– అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.




# వినాయక చవితికి 'పెద్ది' నుంచి ఫస్ట్ సాంగ్..?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా ఉంటుందని తెలుస్తోంది. ఈ మూవీలో చెర్రీ 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. ఇక, ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ మాసీవ్ గెటప్ కూడా సరికొత్తగా ఉండటం సినిమాపై ఆసక్తిని పెంచింది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న'పెద్ది' నుంచి త్వరలోనే ఫస్ట్ విడుదల కానుందని సమాచారం. వినాయక చవితి సందర్భంగా వచ్చే నెల 25న ఫస్ట్ సాంగ్ రిలీజ్‌కు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఫస్ట్ షాట్ పేరుతో విడుదలైన మూవీ గ్లింప్స్ 'పెద్ది'పై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లింది. ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న పాటలు పూనకాలు తెప్పించడం ఖాయమని అభిమానులు ధీమాగా ఉన్నారు. కాగా, ఈ మూవీలో చరణ్ సరసన హీరోయిన్‌గా బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ నటిస్తుండగా.. వచ్చే ఏడాది రామ్‌చరణ్ బర్త్‌డే సందర్భంగా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఈ అందం వయసు లెక్కించడం అసాధ్యం





ఒకప్పుడు హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన తర్వాత పెద్దగా కనిపించే వారు కాదు, నాలుగు పదుల వయసులో ఆంటీ పాత్రలు, అయిదు పదుల వయసులో అమ్మమ్మ పాత్రలు పోషించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కానీ ఈతరం హీరోయిన్స్ అలా కాదు. ప్రస్తుతం ఉన్న సీనియర్ స్టార్స్ హీరోయిన్స్ లో చాలా మంది అయిదు పదుల వయసులో ఉన్నప్పటికీ ఇండస్ట్రీలో బిజీగా హీరోయిన్ వేశాలు వేస్తున్నారు. హీరోయిన్ కాకున్నా కనీసం క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా మంచి ఆఫర్లు దక్కించుకుంటున్నారు. సోషల్ మీడియాలో చాలా మంది సీనియర్ హీరోయిన్స్ అందం గురించి చర్చ జరుగుతూ ఉంటుంది. అందులో ప్రధానంగా టబు పేరు ఉంటుంది అనడంలో సందేహం లేదు. సీనియర్ హీరోయిన్ టబు అయిదు పదుల వయసులో పడి మూడు ఏళ్లు అవుతుంది. అయినా కూడా టబు ఫోటో షూట్స్ లో మూడు పదుల వయసు హీరోయిన్ మాదిరిగానే ఉంటుంది. ఈమె అందం ఏమాత్రం తగ్గడం లేదు అంటూ ప్రతి ఫోటోకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. టబు గురించి పెద్దగా తెలియని వారు, ఆమె పాత సినిమాలు చూడని వారిని ఆమె ఫోటోలు చూపించి వయసు ఎంత అంటే ఠక్కున చెప్పడం కష్టమే. ఎక్కువ శాతం మంది ముప్పై నుంచి నలభై మధ్య వయసు ఉంటుందేమో అని అంటారు. ఎక్కువ శాతం మంది మూడు పదుల వయసు లోపు ఉండే అవకాశం ఉందని అంటారు. అంతే కానీ ఈమె అయిదు పదుల వయసు అని ఏ ఒక్కరూ ఖచ్చితంగా అనరు అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి టబు సోషల్ మీడియాలో షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. టబు ఎంత అందంగా ఉంటుందో ఈ ఫోటోలు మరోసారి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు.

# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారు.. రకుల్ ప్రీత్ సింగ్



సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్లు చేసే వారిపై నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో పనికిమాలిన వాళ్లు ఎక్కువైపోయారని, ఇతరులను బాధపెట్టడం తప్ప వారికి పనేమీ లేదని విమర్శించారు. 'పనీపాట లేకపోవడం, ఫ్రీ డేటా కారణంగా కొంతమంది సోషల్ మీడియాలో నెగెటివిటీని వ్యాపింపజేస్తున్నారు. ఇతరులపై కామెంట్లు పెడుతూ సంతోషిస్తున్నారు. సెలెబ్రెటీల వ్యక్తిగత జీవితాలపై దుష్ప్రచారం చేయడం, వారిని వ్యక్తిగతంగా బాధపెట్టడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. వారికి ఇంతకంటే వేరే పనేమీ లేకుండా పోయింది. మన దేశంలో పనికిమాలిన వాళ్ళు ఎక్కువయ్యారు' అంటూ రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా పోస్ట్ పెట్టారు.

ప్రస్తుతం ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారగా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొంతమంది రకుల్ కు మద్దతుగా కామెంట్లు పెడుతుండగా మరికొందరు మాత్రం విమర్శిస్తున్నారు. కాగా, టాలీవుడ్ లో ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించిన రకుల్ ప్రీత్ సింగ్ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది. ఇటీవల రకుల్ నటించిన 'మేరే హస్బెండ్ కి బివి' చిత్రం విడుదలైంది. ఈ సందర్భంగా రకుల్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటోంది. తనను ట్రోల్ చేస్తున్న వారికి కౌంటర్లు ఇస్తూ బిజీబిజీగా గడుపుతోంది.

# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ– త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు– విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య –బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ– ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పుకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.

